విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



తిట్టుకునే సంస్కృతి నెల్లూరుది కాదు:ఎంపీ ఆదాల

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:: తిట్టుకునే సంస్కృతి గతంలో నెల్లూరులో లేదని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. 41వ డివిజన్లో కార్పొరేటర్ విజయలక్ష్మి, ఇంచార్జ్ బాబ్జిల ఆధ్వర్యంలో శుక్రవారం 10 లక్షల రూపాయలతో నిర్మించే రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల్లూరులో తిట్టుకునే సంస్కృతి ఇప్పుడు మొదలైందని, ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. బారాషాహిద్ దర్గాలో రొట్టెల పండుగ అద్భుతంగా జరుగుతూ ఉంటే, ఓర్వలేక కొందరు పెయిడ్ ఆర్టిస్టులతో విమర్శలు చేయిస్తున్నారని పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా నెల్లూరు వాసులకు నేనేంటో తెలుసునని అన్నారు. వాళ్ల విమర్శలు చేయడం వల్ల వారికే నష్టం తప్ప మాకు ఒరిగేదేమి లేదని పేర్కొన్నారు. 41వ డివిజన్లో నాలుగేళ్లలో మూడున్నర కోట్ల రూపాయలు నిధులు ఖర్చు పెట్టామని తెలిపారు. ఇటీవల 20 లక్షల రూపాయలతో రోడ్డు వేశామని చెప్పారు. స్థానిక అవసరాలను బట్టి ఇంకా 30 నుంచి 40 లక్షల రూపాయలు దాకా వెచ్చించేందుకు వెనుకాడమని తెలిపారు. గురువారంతో ముగిసిన "జగనన్న సురక్ష" కార్యక్రమం ఎంతో గొప్పదని ప్రశంసించారు. ప్రతి ఒక్కరి అవసరాలు తీర్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, డిసిసిబి మాజీ అధ్యక్షుడు ఆనం విజయకుమార్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి, ఇన్చార్జ్ బాబ్జి, కార్పొరేటర్లు అవినాష్, నూనె మల్లికార్జున యాదవ్, వైసీపీ నేతలు స్వర్ణ వెంకయ్య, నవీన్ కుమార్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, ఆర్ఎస్సార్, మేఘనాథ్ సింగ్, హరిబాబు యాదవ్, పాశం శ్రీనివాసులు, శివ సునీల్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, సుబ్బారెడ్డి, నరసింహారావు,మధు, తలారి విఠల్, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత: సర్పంచ్,ప్రిన్సిపాల్

విశాలాంధ్ర-పలేటివారిపాలెం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని,ప్రకృతితో మనం బాధ్యతగా మెలిగితేనే ప్రకృతి కూడా మనకు రక్షణ కల్పించి భవిష్యత్తు తరాల మనుగడను కాపాడుతుందని చుండి సర్పంచ్ ఇరుపని సతీష్, చుండి ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ శ్రీవెంకటేశ్వర్ అన్నారు. పిఎం ఎస్ హెచ్ ఆర్ ఐ పథకం కింద చుండి ఆదర్శపాఠశాల ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని జన్ జాగీర్ అనే కార్యక్రమంలో బాగంగా పాఠశాలలో గురువారం మొక్కలు నాటటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఈ సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే ఈపథకం వచ్చే నెల నుంచి ఆచరణలోకి రాబోతుందన్నారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు ఈనెల 25వ తేదీ నుంచి 28 వరకు ఎంపిక కాబడిన స్కూల్లో అనేక కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ పథకం కింద మండలంలోనే కాక జిల్లా స్థాయిలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఇరపని సత్యనారాయణ, ఇరపని అంజయ్య,బాలకృష్ణ,ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు బారాషాహీద్ దర్గాలో విపిఆర్, ఆదాల ప్రార్ధనలు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:నెల్లూరు నగరంలోని బారాషాహీద్ దర్గాను రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి తదితరులు శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఆలయ కమిటీ వారికి ఘన స్వాగతం పలికింది.. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ బారాషాహీద్ దర్గా రొట్టెల పండగకు లక్షలాదిమంది చేస్తున్నారని అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు కూడా సిద్ధం చేశామని పేర్కొన్నారు

ప్రకృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- అదాని కృష్ణపట్నం పోర్టు సీఓఓ సంజయ్ కోత్త

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ప్రకృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని అదానీ కృష్ణపట్నం పోర్ట్ సి ఓ ఓ సంజయ్ కొత్త వెల్లడించారు శుక్రవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పోర్ట్ పరిపాలన భవనం లో ఉద్యోగులకు మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రకృతి పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రమాదకరమైన ప్రక్రియను నెమ్మదింపిచేయడానికి మనం ఇప్పుడు ప్రకృతి పరిరక్షణ కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. మానవ జీవన విధానం ప్రకృతితో ముడి పడిఉందాన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణ కాపాడాలని ఆయన పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గణేష్ శర్మ తోపాటు వివిధ విభాగాలు హెచ్ఓడీలకు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు

పలు గ్రామాల్లో నిప్పుల గుండం తొక్కిన భక్తులు

విశాలాంధ్ర-అనుమ సముద్రంపేట: మొహరం పండుగ వేడుకలు ఏఎస్పేట మండలంలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. గురువారం రాత్రి 8వ రోజున గండు వారి పల్లె, అనుమసముద్రం, రాజోలు చిరమన తదితర గ్రామాల్లో నిప్పుల గుండం ఏర్పాటు చేసే భక్తులు భక్తిశ్రద్ధలతో గుండం తొక్కారు. మొహరం సందర్భంగా వివిధ రకాల పేర్లను అలంకరించి పూజలు చేశారు. పూలు తడుగులు తదితర విలువైన వస్తువులతో కాలేషా, ఖాదర్ బాషా తదితరులు వేలాది రూపాయల విలువగల షేరాలు ఏర్పాటు చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసే తీర్థ ప్రసాదములు స్వీకరించారు. పీర్ల చావిడులకు విద్యుత్ అలంకరణ చేశారు.

ఎస్సీ వర్గీకరణ పేరుతో మాదిగలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర - కావలి: ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన నరేంద్ర మోడీ, జగన్మోహన్ రెడ్డి మాదిగలను మోసం చేశారని ఎంఎస్పి కావలి నియోజకవర్గ కన్వీనర్ ఏసు మాదిగ, ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ చేవూరి కిరణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చేవూరి వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆగస్ట్ నెలలో విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామని దానిని నియోజకవర్గంలో, మండలాల్లో, గ్రామాలలో తెలియజేసేందుకే సన్నాహక సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 29వ తేది శనివారం సాయంత్రం నాలుగు గంటలకు కావలి మండలం రాజువారి చింతలపాలెంలో సన్నాహక సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ నేతలు, ఎంఎస్పి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాదిగ సోదరులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ చేసే వరకు పోరాటం ఆగదని వారు తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షుడు శివయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ కొనిజేటి రామ్మోహన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మనోహర్ మాదిగ పాల్గొన్నారు.

అంబరాన్నంటిన పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ సంబరాలు

విశాలాంధ్ర - కావలి: జనసేన అధినేత, సినీ హీరో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన "బ్రో" చిత్రం ప్రదర్శింపబడిన అన్ని థియేటర్ల వద్ద పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. థియేటర్ల వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, భారీ కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సూపర్ డూపర్ హిట్ పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం ద్వారా సాధించాడని, తెలుగు సినీ ఇండస్ట్రీ లో మరో సరికొత్త రికార్డు సృష్టించడం ఖాయమని వారు తెలిపారు. కాబోయే సిఎం పవన్ కళ్యాణ్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాబోయే ఎన్నికల్లో జనసేన సత్తా చూపడం ఖాయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన కావలి పట్టణ అధికార ప్రతినిధి మన్నేపల్లి రిషికేశ్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాద్, పెద్ద ఎత్తున నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు:మంత్రి మేరుగ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు::రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో నేడు కార్పోరేట్ స్కూల్స్ కు మిన్నగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని డిఆర్ ఉత్తమ్ హొటల్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాగార్జున మాట్లాడుతూ, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి అర్హతే ప్రామాణికంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి దక్కుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ కార్యక్రమాల అమలులో భాగంగా సుమారు 2.45 లక్షల కోట్ల రూపాయలను నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమచేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని మంత్రి అన్నారు. కరోన సమయంలో పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా స్కూల్స్, వసతి గృహాల్లో మౌలిక వసతుల్లో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టి నేడు కార్పోరేట్ స్కూల్స్కు మిన్నగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజ్యాంగ బద్దంగా జనాభా ప్రాతిపదికన, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ వర్గాలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

పాలకులారా నాకు మోక్షం ఎప్పుడు....?

చెరువును తలపిస్తున్న ఎస్సీ కాలనీ

విశాలాంధ్ర-వరికుంటపాడు: మండలంలోని పెద్దిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీ అంతర్గత రోడ్డును చూస్తే ఆశ్చర్యమేస్తుంది. ఎంతోమంది పాలకులు వస్తుంటారు పోతుంటారు కానీ ఎస్సీ కాలనీలోని అంతర్గత రోడ్డుకు మాత్రం మోక్షం కలగలేదని కాలనీవాసులు అసహనం రక్తం చేస్తున్నారు. చినుకు పడితే చాలు ఆ మార్గంలో నడవాలంటే చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు వారన్నారు. ముఖ్యంగా స్కూల్ విద్యార్థులకు, మహిళలకు, అత్యవసర వేల వైద్యానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు పలువురు మహిళలు తెలిపారు. ఇప్పటికైనా కాలనీవాసుల సమస్యలను గుర్తెరిగి రహదారి సమస్యను పరిష్కరించాలని వారు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు

2024లో టిడిపి జెండా ఎగరడం ఖాయం: మాజీ మంత్రి సోమిరెడ్డి

విశాలాంధ్ర - మనుబోలు: ఆంధ్ర రాష్ట్రంలో 2024 లో టిడిపి జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఆయన మండల కేంద్రమైన మనుబోలు లో టిడిపి నాయకుడు కలికి రమేష్ రెడ్డి ఇటీవల దాడికి గురైన నేపథ్యంలో పరామర్శకు విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం లో తెలుగుదేశం నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడమే లక్ష్యంగా మంత్రి కాకాని పని చేస్తున్నారని విమర్శించారు. టిడిపి నాయకుల ఆస్తులు ధ్వంసం చేయడం మట్టి కొల్లగొట్టడం చెరువులు ఆక్రమించడం వైసిపి నాయకుల దినచర్య గా నియోజకవర్గం లో మారిందని విమర్శించారు. రమేష్ రెడ్డి పై దాడిని ఖండించారు. వైసిపి టిడిపి ఇరు వర్గాల మధ్య ఘర్షణలు జరిగితే టిడిపి నాయకుల పైనాన్ బె లబుల్ సెక్షన్లు అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ ఓటర్ల జాబితాను సవరించి చక్కదిద్దాలని కోరిన అలాంటి పరిస్థితి లేదని దుయ్యబట్టారు. ఒక ఓటు పది పోలింగ్ కేంద్రాల్లో కనిపిస్తుందని వాటిని సవరించడానికి బిఎల్ఓ లకు యాప్ డౌన్లోడ్ కూడా చేయడం కూడా తెలియడం లేదని వారికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ జాయింట్, కలెక్టర్ ఇతర అధికారులు ఓటర్ల జాబితాలో సవరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లాలో అత్యంత ఘోరమైన నియోజకవర్గం క్రిమినల్ యాక్టివిటీస్ దాడులు వంటిది సర్వేపల్లి నియోజకవర్గం అని విమర్శించారు. ఏది ఏమైనా 2024లో వైసీపీకు ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాలి రామకృష్ణారెడ్డి, సానే వెంకటరమణయ్య, పచ్చిపాల రామిరెడ్డి, రైతు నాయకుడు కిరణ్ కుమార్, మధునాయుడు, అంకయ్య గౌడ్ నల్లగాల వెంకయ్య ,చింతల వెంకటేశ్వర్లు ఎంట్రపాటి మహేంద్ర, సుధీర్ రెడ్డి, ప్రసాద్, తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు నగరంలోని బారాషాహీద్ దర్గాలో ఈ నెల 29 వ తేదీ నుండి జరగనున్న రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టినట్లు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ వికాస్ మర్మత్లతో కలసి బారా షాహీద్ దర్గాను సందర్శించి రొట్టెల పండుగ సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత దర్గా ను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలను చేశారు. అనంతరం స్వర్ణాల చెరువు ఘాట్ ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మీడియాతో మాట్లాడుతూ, రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. పోలీసు, మునిసిపల్, విధ్యుత్ తదితర శాఖల వారు సమన్వయంతో అన్నీ ఏర్పాట్లు చేపట్టి విచ్చేసే భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. ఈ నెల 29 వ తేదీ నుండి 5 రోజుల పాటు జరగనున్న రొట్టెల పండుగకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా అన్నీ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, నెల్లూరు మునిసిపల్ కమీషనర్ వారి పర్యవేక్షణలో అన్నీ శాఖల అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ రూప కుమార్, ఆర్డిఓ మలోల, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నిర్మలా దేవి, మునిసిపల్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్, మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు, రూరల్ తహసిల్దార్ సుబ్బయ్య, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కి ముఖ్యమంత్రి అందిస్తున్న సహకారం ఎనలేనిది

- 2281 కారుణ్య నియామకాలు చేపట్టాము: ఎపియస్ ఆర్టీసీ బోర్డు డైరెక్టర్ రాజారెడ్డి

విశాలాంధ్ర - కావలి: ప్రజా రవాణా సంస్థ ఎపియస్ ఆర్టీసీకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సహకారం, దేశంలోని ఏ ముఖ్యమంత్రి అందించలేదని ఎపియస్ ఆర్టీసీ బోర్డు డైరెక్టర్ ఏ రాజారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన కావలి డిపోను సందర్శించి అధికారులను, ఉద్యోగులను కలసి డిపో అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ తాను 52 సంవత్సరాలుగా ఆర్టీసీ మనుగడ కొరకు, కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు, ఆందోళనలు చేసానని అన్నారు. తన సీనియారిటీని పరిగణలోకి తీసుకుని తనను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన బోర్డు డైరెక్టర్ గా నియమించిందని అన్నారు. గత ప్రభుత్వాలు, ముఖ్యంగా చంద్రబాబు ప్రభుత్వం ఆర్టీసీని పన్నుల రూపంలో లూటి చేయడమే కాకుండా, ఇవ్వవలసిన రాయితీ బాకీలను ఇవ్వకుండా అప్పుల ఊబీలోకి తోసిందని అన్నారు. 2004 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆర్టీసీకి విధించిన పన్నులను సగానికి సగం తగ్గించడంతో పాటు, రాయితీ బాకీలను ఎప్పటికప్పుడు చెల్లిస్తూ, సాలిన రూ.500కోట్లు ఆర్థిక ప్రయోజనాలు కల్పించి, ఆర్టీసీ మనుగడను కాపాడారని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన వాగ్దానం మేరకు మొదటి కాబినెట్ సమావేశంలోనే ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించడంతో పాటు, వారి జీతాలు ప్రతినెలా రూ.330 కోట్లు ప్రభుత్వ ఖజానా నుండి చెల్లిస్తున్నారని అన్నారు. అంతేకాక 2011 నుండి చనిపోయిన ఉద్యోగుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తూ 2281 కారుణ్య నియామకాలు చేసి వారి కుటుంబాలకు భరోసా ఇచ్చారని అన్నారు. 1026 మందికి ఆగస్టు నెలలో ప్రమోషన్లు ఇవ్వనున్నారని, 2024 సంవత్సరంలో పదవీ విరమణ చేయబోతున్న వారి స్థానంలో అన్నీ కేటగిరిలలో ఖాళిలను భర్తీ చేయడానికి నియామకాలను చేపట్టాలని తమ బోర్డు సమావేశంలో నిర్ణయించామని అయన వివరించారు. ఆర్టీసీ రోజువారీ ఆదాయాన్ని గత ప్రభుత్వాలు మిగిల్చిన అప్పులు తీర్చడానికి కొత్త బస్సుల కొనుగోలుకు వినియోగిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు రూ.2500 కోట్ల అప్పులు తీర్చాబడ్డాయని, 100 ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి తిరుమలలో వినియోగిస్తున్నారని, మరో 1500 క్రొత్త బస్సులు కొంటున్నారని పేర్కొన్నారు. కార్గో సేవల అభివృద్ధికి కూడా బోర్డు మీటింగ్ లో నిర్ణయం తీసుకొబడిందని రాజారెడ్డి వివరించారు. ఈ విధంగా దేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రభుత్వ రంగ రవాణా సంస్థకు చేయూత ఇవ్వలేదని, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వలేదని, కావున ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు, ఉద్యోగ సంఘ నాయకులు బోర్డు డైరెక్టర్ రాజారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కెవిఆర్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) ఖాజామొహిద్దీన్, డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) ఎం రమేష్ బాబు, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ దాకారపు రవిప్రకాష్, కార్మిక నాయకులు మస్తాన్, వెంకటేశ్వర్లు, కరీం తదితరులు పాల్గొన్నారు.

నిరంతరాయంగా విద్యుత్ సరఫరా:ఈ.ఈ

విశాలాంధ్ర -నెల్లూరు బ్యూరో: బారా షాహిద్ దర్గా నందు ఈనెల 29 వ తేదీ నుండి ఆగస్టు 2 వ తేదీ వరకు రొట్టెల పండుగ జరుగుతుంది కావున రొట్టెల పండుగకు విచ్చేయుచున్న భక్తులకు నిరంతర మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి . ఈఈ. సోమశేఖర్ రెడ్డి బార షాహిద్ దర్గాను సందర్శించి దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అదనపు ట్రాన్స్ఫార్మర్స్ లను పరిశీలించడం జరిగినది. జిల్లా కలెక్టర్ సూచనలు మేరకు దర్గాలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు మూడు 315 కెవిఏ ట్రాన్స్ఫార్మర్స్, ఒక 250 కేవీఏ ట్రాన్స్ఫార్మర్స్, అయిదు 160 కేవీఏ ట్రాన్స్ఫార్మర్స్ను ఏర్పాటు చేశామన్నారు. 125 కెవిఏ డిపార్ట్మెంటల్ జనరేటర్ను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దాదాపు 2000 కెవిఏ సామర్థ్యంతో నిరంతర విద్యుత్కు అన్ని చర్యలు తీసుకున్నావన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ సి స్టెంట్ఇంజనీర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను ఆదుకోవాలి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం మధ్యాహ్నం తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వర్షాలు, వరదల ప్రభావంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్కు నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్, ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి, ఏఎస్పి హిమవతి, జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులను ఆదుకునేందుకు అవసరమైన అన్ని సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టాలని, పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్లకు సూచించారు. ముంపునకు గురైన ఇళ్లకు నష్టం అంచనా వేసి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించి, బాధితులకు అన్ని విధాల అండగా నిలవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ సుస్మిత, డిఎంహెచ్వో పెంచలయ్య, పశుసంవర్ధక, మత్స్యశాఖ జేడీలు మహేశ్వరుడు, నాగేశ్వరావు తదితర జిల్లా అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై భారీ ర్యాలీ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: భారతదేశ ఈశాన్య రాష్ట్రమైనటువంటి మణిపూర్ రాష్ట్రంలో క్రిస్టియన్ల మీద గిరిజనుల మీద దాడులకు నిరసనగా ఆగస్టు 1వ తారీఖున మంగళవారం అల్లూరు లోనే క్రిస్టియన్ సంఘాల ఆధ్వర్యంలో క్రిస్టియన్లు మైనార్టీ కి సంబంధించినటువంటి ముస్లిములు కలిసి దాదాపు ఒక వెయ్యి మంది పాల్గొని అల్లూరు ఎంట్రన్స్ గోడౌన్ నుంచి బెడసన్పేట చర్చి క్రిస్టియన్ పేట దాకా భారీ ర్యాలీ నిర్వహిస్తామని మండలంలో ఉన్నటువంటి క్రిస్టియన్స్, ముస్లిమ్స్, దళితులు అందరూ పాల్గొని ఈ ఘటనకు వ్యతిరేకంగా నినాదాలతో ర్యాలీతో ముందుకు సాగాలని మానవ హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లు సాల్మన్ రాజ్ పిలుపునిచ్చారు.

ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఐఏయస్ ఆఫీసర్స్ వైఫ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గోమతి నగర్ లోని పబ్లిక్ పార్కులో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ సతీమణి సుమలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్కులో పచ్చదనం పెంపొందించే కార్యక్రమంలో భాగంగా ఐఏఎస్ఓడబ్ల్యు అసోసియేషన్ సభ్యులు 200 మొక్కలను నాటి పర్యవేక్షణ బాధ్యతలను స్థానికులకు అప్పగించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో రోనంకి సుమలత, అధ్యక్షులు మంగమూరు భార్గవి రెడ్డి, హరిత రెడ్డి, నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ సంజయ్, డి.ఈ సురేష్, ఏ.ఈలు చాణక్య, మాధవి, హార్టికల్చర్ ఏ.డి ప్రదీప్ కుమార్, సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, మెప్మా స్టాఫ్, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత

విశాలాంధ్ర-చిట్రగుంట: ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా విశ్వనాథరావుపేట మేజర్ పంచాయితీ ఆవరణలో పంచాయతీ సర్పంచ్ గందూరి మంజుల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు సచివాలయ సిబ్బంది పంచాయితీ కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని పచ్చదనం పరిశుభ్రత పై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పై కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది వైకాపా నాయకులు గందూరి శ్రీనివాసులు పెండ్లి వెంకటేశ్వర్లు చిలక జయరామయ్య బొంత సుధీర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-అనుమస ముద్రంపేట: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీవో ఎం భాస్కర్ తెలిపారు.గ్రీన్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో యం. భాస్కర్ అధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రీన్ ఆంధ్రప్రదేశ్ పథకం ద్వారా ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందని ప్రతి ఒక్కరూ వారి పరిధిలో మొక్కలు నాటి కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి సి. శ్రీనివాసులు, ఏపీవో వెంకట నారాయణ , కార్యాలయ సిబ్బంది ఉపాధి సిబ్బంది ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

క్రైస్తవ సంఘాల అధ్వర్యంలో శాంతి నిరసన ర్యాలీ

విశాలాంధ్ర - కావలి: ఆదివారం సాయంత్రం కావలి ఎ.బి.యం. కాంపౌండ్ నుండి బి.పి.యస్., మున్సిపల్ ఆఫీస్, రైల్వే రోడ్డుమీదగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు శాంతి నిరసన ర్యాలి జరుగుతుందని క్రైస్తవ సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం స్థానిక గ్రేస్ ఇన్ ఫంక్షన్ హాల్ నందు క్రైస్తవ సంఘాల సమావేశం పి. థామస్, ఓ. జగన్, ఎ.యేసుబాబు, బి. విన్సెంట్ అధ్వర్యంలో నిర్వహించారు. క్రైస్తవ సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటిగా ఏర్పడ్డారు. ఈ సమావేశంలో మణిపూర్లో క్రైస్తవులమీద, చర్చీలమీద జరుగుతున్న దారుణ మారణకాండ పైన క్రైస్తవులు అనుభవిస్తున్న బాధల గురించి ప్రార్థించారు. ఈ ర్యాలీలో క్రైస్తవ సంఘాలు, క్రైస్తవులందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

muthoot HOUSING FINANCE

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరినీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 8&9 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 &9తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు లాంఛనప్రాయంగా స్వాధీనపరచుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

క్ర. సం.	ఎల్ఏఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం	స్వాధీనత తేదీ
1.	ఎల్ఏఎన్ నం.11206121811 & 1.బొడుగు శ్రీనివాసులు 2.బొడుగు కోటేశ్వరి 3.బొడుగు వెంకటరత్నం	01 మార్చి,2023	20-ఫిబ్రవరి-2023 నాటికి రూ.465854/- & రూ.510710/-	26 జులై, 2023

హామీగా పెట్టిన ఆస్తి(లు) యొక్క వివరాలు: ఆంధ్ర ప్రదేశ్, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లా-524137, బుచ్చిరెడ్డి పాలెం ఎస్ఆర్ఓ పరిధి, కోవూరు మండలం, పాటూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కామాక్షమ్మ కాలనీ, అసెస్మెంట్ నం.730, సర్వే నం.251/5లో 576 చదరపు అడుగుల నిర్మిత ప్రదేశం కలిగియున్న ఆర్సీసీ పైకప్పు భవనంతో పాటు 18 అంకణాలు లేదా 144 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఇల్లు మరియు స్థలం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు:- అన్నాబత్తిన రమణయ్య ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: చిట్టంశెట్టి మునిరత్నం ఇల్లు.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: నెల్లూరు, తేదీ: 29 జులై, 2023 — సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

దర్బార్ నిర్వహించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: పోలీసు పెరేడ్ గ్రౌండ్‌నకు జిలా ఎస్పీ ముఖ్య అతిథిగా విచ్చేసి పోలీసు అధికారులు, సిబ్బంది (సివిల్, ఎ.ఆర్. హెూం గార్డ్స్) నిర్వహించిన కవాతును జిల్లా ఎస్పీ వీక్షించి, అభినందించారు. అనంతరం సిబ్బంది సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా "దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పోలీసులు క్రమ శిక్షణతోఉంటూ,శారీరిక దారుఢ్యం కలిగి ఉండి,ఎటువంటి విపత్తులను ఎదుర్కోనేందుకైన సిద్ధంగా ఉండాలని పిలుపునిచార్చరు. మీ ఆరోగ్యం బాగుంటునే మీ కుటుంబం కూడా బాగుంటుందని గుర్తుంచుకోవాలన్నారు. పోలీస్ సిబ్బందికి ఉద్యోగ బాధ్యతలతో పాటు వారి సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మహిళలు, చిన్నపిల్లలు, వృద్దులు, అణగారిన వర్గాల ఫిర్యదులలో తక్షణం స్పందించాలని సూచించారు. చట్టాలను తెలుసుకోవాలని సూచించి, విధులలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం అధికారులు, సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధుల్లో ఆరోగ్య, విద్య, తదితర అంశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) , సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

భారత ప్రభుత్వ పథకాల ప్రచార రథం ప్రారంభం

ఆగస్టు1,2తేదీల్లోభారత ప్రభుత్వ పథకాల ఎగ్జిబిషన్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:బారా షాహిద్ దర్గా రొట్టెల పండుగ నేపథ్యంలో భారత ప్రభుత్వ పథకాల ప్రచార రథాన్ని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, క్షేత్ర కార్యాలయం, నెల్లూరు ఆధ్వర్యంలో ప్రారంభించారు. భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి పరవస్తు నాగసాయి సూరి, జిల్లా యువ సమన్వయకర్త మహేంద్ర రెడ్డి ఈ రథాన్ని ప్రారంభించారు. భారత ప్రభుత్వ పథకాల అవగాహన కోసం ప్రత్యేక ఎగ్జిబిషన్ ను ఆగస్టు 1 నుంచి 2 వరకూ నిర్వహిస్తున్నట్లు భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార అధికారి సూరి తెలిపారు.నెల్లూరు టౌన్ హాల్ ప్రాంగణంలో ఉన్న రేబాల నరసారెడ్డి పురమందిరంలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రవేశం ఉచితమని తెలిపారు. భారత ప్రభుత్వ పథకాల ప్రధాన లక్ష్యం ప్రజా సంక్షేమమే అన్న ఆయన, అవగాహనతో పథకాల లబ్ధిని పరిపూర్ణంగా పొందవచ్చని అభిప్రాయపడ్డారు.

కామాక్షితాయికి కోటి కుంకుమార్చన

విశాలాంధ్ర బుచ్చిరెడ్డిపాలెం: 19 నుండి 29వ తేదీ వరకు దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు అధ్వర్యంలో కోటి కుంకుమార్చన మహా యజ్ఞం అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. తొమ్మిదవ రోజు తేదీ ఉదయం ఉభయకర్తలకు ఆహ్వానం, గోపూజ, వృషబార్చన, లక్ష్మి గణపతి పూజ, శ్రీ స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి నవావరణ పూజ కార్యక్రమములు ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం కౌమారి పూజ, సువాసిని పూజ, శ్రీవార్ల శాంతి కళ్యాణం నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు, దేవస్థాన కార్య నిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు పాలక మండలి సభ్యులు ఉభయకర్తలను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేయించారు. కోటి కుంకుమార్చన తొమ్మిదవ రోజు భక్తులు అధిక సంఖ్యలో శ్రీవార్లను దర్శించుకున్నారు. భక్తులకు తాగునీరు, వసతి, ఉచిత ప్రసాదములు, అన్న ప్రసాదములు దర్శన క్యూ లైన్, అర్జిత సేవలు తదితర ఏర్పాట్లు ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు , దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు మరియు పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

అమ్మవారి సేవలో ప్రకాశం జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి

ప్రకాశం జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి ఆర్ శివకుమార్ దంపతులు గురువారం నాడు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భముగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మి సుబ్రహ్మణ్యం నాయుడు దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు అతిధులను స్వాగతించి స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అతిధులను శ్రీవార్ల శేషవస్త్రంతో సత్కరించి తీర్ధ ప్రసాదములు అందజేశారు.

యమున పదక్‌కు ఘన స్వాగతం పలికిన మహిళా మోర్చా

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: కేంద్ర ప్రభుత్వం మహిళా లకోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు అమలుపై జిల్లా ప్రవాస్ అనే కార్యక్రమంను చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం నెల్లూరులోని మద్రాస్ బస్టాండ్ వద్ద ఉన్న బాల బాలికల హాస్టల్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న ప్రభుత్వపాఠశాల యన్‌టీఆర్ నగర్ లోని అర్బన్ హెల్త్ సెంటర్ ను పరిశీలించి వివరాలు అడిగి తెలుసున్నారు. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ మహిళా మోర్చా అధికాప్రతినిధి యమున పదక్ మాట్లాడుతు జిల్లా ప్రవాస్ అనే కార్యక్రమం ద్వారా కేంద్రం మహిళలకు కల్పిస్తున్న వివిధ పథకాల అమలు తీరు ను పరిశీలిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కంది కట్ల రాజేశ్వరి కరణం సుబాషిణి.తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్‌ని కలిసిన వినియోగదారుల ఫోరం సభ్యులు

విశాలాంధ్ర-వరికుంటపాడు: మండలంలోని వేంపాడు పంచాయతీలోని భోగ్యం వారిపల్లిలో రహదారిని ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మించిన భోగ్యం మాలకొండయ్య విషయం గతంలో స్థానిక ఎమ్మార్వోకు, ఎంపీడీవోకు అనేకమార్లు తెలియపరచినా సమస్య పరిష్కారం కానందున ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కే తిరుపాలు, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకట్ మోహన్ ఆదేశాలతో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో వినతి పత్రం ఇచ్చినట్లు ఫోరం కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ రహదారి లేనందున అత్యవసరమైన వైద్య కొరకు చుట్టూరా తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని వృద్ధులు మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు.ప్రహరీ గోడ నిర్మూలించాలని స్పష్టమైన కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అధికారులు సహకరించడం లేదన్నారు. బాధితుల ఇబ్బందులను గమనించి రహదారికి అడ్డంగా నిర్మించిన ప్రహరీ గోడను నిర్మూలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం: ఎబివిపి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ కార్పొరేట్ జూనియర్ కళాశాల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నెల్లూరు నగరంలో ఉన్నటువంటి అన్ని జూనియర్ కళాశాలకు బైకు ర్యాలీగా వెళ్లి బంద్ ను విజయవంతం చెశారు. అనంతరం స్థానిక ఎస్పీ ఆఫీస్ సెంటర్ లో విద్యార్థులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర సహాయ కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ జూనియర్ కళాశాలకు ప్రారంభించి రెండు నెలల అయినప్పటికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థి సమస్యలను పరిష్కరించకపోతే రానున్నటి రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమానికైనా వెనకాడబోమిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాహుల్,నగర సహాయ కార్యదర్శులు సాయిపాల్గొన్నారు.

సిఐటియు వర్క్ షాప్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఉదయగిరి: సిఐటియు వర్క్ షాప్‌ను అన్ని రంగాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు కార్యదర్శి గడ్డం నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనం ప్రక్కన క్రిసెంట్ స్కూల్ లో జరుగు సిఐటియు వర్క్ షాప్ ముఖ్య అతిథులుగా సిఐటి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అజయ్ కుమార్ ప్రసాదు పాల్గొంటారన్నారు. ఈ వర్క్ షాప్ కి సీఐటీయూ అన్ని రంగాల అధ్యక్ష కార్యదర్శులు తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

విద్యార్థులకు వర్షపు నీటిపై అవగాహన

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు లోని సివి కే జూనియర్ కళా శాల ప్రాంగణం లో క్యాచ్ ది రైన్ కార్యక్రమం లో భాగంగా రాపూరు యూత్ క్లబ్ ఆధ్వర్యం లో నెహ్రూ యువజన కేంద్ర సహ కారంతో ఎస్ ఎ వ్రైటింగ్ మరి యు డ్రాయింగ్ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.వర్షం నీటి నిల్వకోసం ఇంకుడు గుం త త్రవ్వి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. నీటి పై అవగాహనా కల్పించడం జరిగింది. ఈకార్య క్రమంలో విద్యార్థులకు బహు మతులు ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో యూత్ క్లబ్ అధ్యక్షులు శివకు మార్ ఇంచార్జి ప్రిన్సిపాల్ పద్మ నెహ్రూ యువకేంద్ర వాలంటీర్ విష్ణుయోగి,ఉమాదేవి విద్యార్థు లు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్య రంగాల అభివృద్ధి పనులు, త్వరితగతిన పూర్తి చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర బ్యూరో, నెల్లూరు::రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, నాడు నేడు కింద పాఠశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, అదనపు గదుల నిర్మాణాలను, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశమై ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల పురోగతి, ఆరోగ్యం, విద్య, ఆడుదాం ఆంధ్ర, జగనన్న సురక్ష కార్యక్రమం అమలు, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100 శాతం అమలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. నాడు నేడు కింద పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు, అదనపు గదుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు రక్తహీనతతో ఉన్న గర్భవతులను గుర్తించి తగిన వైద్యం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నాడు నేడు కింద నిర్మిస్తున్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను సెప్టెంబర్30 నాటికి పూర్తి చేయాలన్నారు. క్రీడలను అక్టోబర్ 2 వ తేది నుండి 46 రోజుల వరకు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని ఇందులో మొత్తము 2.99 లక్షల మ్యాచులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆడుదాం ఆంధ్రాలో సచివాలయాల వారీగా క్రికెట్,వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్నారు. ఈ క్రీడలలో పాల్గొనడానికి17 సంవత్సరాల పైబడి ఉండాలని,ఈ క్రీడలనుగ్రామ/వార్డు సచివాలయం, మండలాలు, నియోజకవర్గాలు, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఐదు విభాగాలుగా నిర్వహించడం జరుగుతుం దన్నారు. మ్యాచ్ జరగాల్సిన స్థలాలను పాఠశాలలో ఉన్న మైదానంలో గుర్తించాలని

అదే విధంగా జిల్లా స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ లకు సూచించారు.ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించి జిల్లాలకు రోజువారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని గత వీడియో కాన్ఫరెన్స్ లో చెప్పడం జరిగిందని అయితే కొన్ని జిల్లాలు వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తున్నారని, కొన్ని జిల్లాలు మాత్రం వెనకబడి ఉన్నారని పురోగతి సాధించాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలకు ఇచ్చిన గడువు లోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో త్వరితగతిన పనులు చేయించేలా చూడాలని అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.విద్యా శాఖకి సంబంధించి గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో100 శాతం సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా నాడు-నేడు క్రింద చేపడుతున్న అదనపు తరగతి గదుల పనులను, పెయింటింగ్, తాగు నీరు, చిన్న చిన్న మరమ్మతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల్లో జరుగుచున్న జగనన్న సురక్ష కార్యక్రమం అమలు తీరును సమీక్షించారు.కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, నెల్లూరు మునిసిపల్ కమీషనర్ వికాస్ మర్మత్, జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డిఆర్డీఏ పిడి సాంబశివా రెడ్డి, డీపీఓ సుస్మిత రెడ్డి, జిల్లావిద్య శాఖాధికారి గంగా భవాని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పెంచలయ్య, సమగ్ర శిక్ష ఎపిసి ఉషారాణి, ఐసీడీఎస్ పిడి హేన సుజన, పంచాయతీ రాజ్ ఎస్.ఈ అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో రైతులు కష్టాలు వర్ణనాతీతం: చేజర్ల

విశాలాంధ్ర బ్యూరో, నెల్లూరు:: వైసిపి పాలనలో రైతులు సగటు రుణభారంలో మన రాష్ట్ర దేశంలోనే ప్రథమ స్థానం,కౌలు రైతులు ఆత్మహత్యల్లో ద్వితీయ స్థానం,రైతుల ఆత్మహత్యల్లో తృతీయ స్థానం ఉందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు అయిన పావలా వడ్డీ పథకంతో సహా అనేక పథకాలను నిర్వీర్యం వేసిన వైసిపి ప్రభుత్వం అని దుయ్యబట్టారు. చంద్రబాబు వ్యవసాయాన్ని పండుగ చేస్తే, జగన్ దండగ చేశారని ఆరోపించారు. నెల్లూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిపాలనలో రైతులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం అన్నారు. ఒక వైపు పెరిగిన సాగు ఖర్చులు, మరో వైపు తగ్గిన దిగుబడి, అదేవిధంగా పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక, రైతులు అప్పులు పాలై విలవిలలాడుతున్నారు. అదేవిధంగా గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కానీ,అంతకు ముందు ఉన్న ప్రభుత్వాలు రైతుల కోసం ప్రవేశ పెట్టిన అనేక పథకాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసింది.గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అమలు అయిన పావలా వడ్డీ,బిందు సేద్యం,రైతు రథం,భూసార పరీక్షలు, మైక్రో న్యూట్రియెంట్స్,రైతు బంధు లాంటి పథకాలను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రైతులకు పంట రుణాల పై లక్ష వరకూ సున్నా వడ్డీ,లక్ష నుండి మూడు లక్షల వరకూ పావలా వడ్డీ అమలు చేయగా ,వైసిపి ప్రభుత్వం కేవలం లక్ష రూపాయల రుణాల కు మాత్రం సున్నా వడ్డీ పథకంను మాత్రం నామ మాత్రంగా అమలు చేస్తూ, పావలా వడ్డీ పథకంనుఎత్తి వేసిందన్నారు. ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్రంలో రైతులు సగటు రుణభారం లో దేశంలోనే మొదటి స్థానం లో ఉన్నారు. దేశ వ్యాప్తంగా రైతు కుటుంబాల సగటు రుణభారం రూ.74,121 ఉంటే మన రాష్ట్ర రైతు కుటుంబాల సగటు రుణభారం రూ.2,45,554 గా ఉంది అంటే దేశ సగటు కంటే 221 శాతం అధికంగా ఉంది.మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకొనే జగన్ మోహన్ రెడ్డి పాలనలో మన రాష్ట్ర రైతులు సగటు రుణభారంలో దేశంలోనే ప్రథమ స్థానం, కౌలు రైతులు ఆత్మహత్యల్లో ద్వితీయ స్థానం,రైతుల ఆత్మహత్యల్లో తృతీయ స్థానం.అంటే వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రంలోని రైతుల దుస్థితి ఏవిధంగా ఉందో అర్థం అవుతుంది. చంద్రబాబు నాయుడు పాలనలో వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి వ్యవసా యాన్ని పండుగ చేస్తే,దానిని జగన్ దండగ చేశారు అని చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.

జగనన్న పాలనలో నిధులు దుర్వినియోగం

విశాలాంధ్ర బుచ్చిరెడ్డిపాలెం: జగనన్న పాలనలో పరిపాలన స్తం వస్తుందని నిధులు దుర్వినియోగం అవుతున్నాయని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎంఐ శేషయ్య అన్నారు శు క్రవారం బుచ్చిరెడ్డిపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో తెలుగుదేశం పార్టీ సర్పంచులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీలకు నిధులు అందక పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా తయారైందని తెలిపారు. పంచాయతీలలో పారిశుధ్యం లోపించిందని రాబోవు వర్షాకాలంలో నిధులు లేక అవస్థలు పడుతున్నామని చేసిన పనులకు బిల్లులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. మహిళా సర్పంచులు 8 నెలల నుంచి మా గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు లేక పనులు జరగక చేసిన పనులకు బిల్లులు ఇవ్వక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలుగుదేశం పార్టీ మహిళా సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీలలో తీర్మానాలు లేకుండా పనులు చేస్తుంటే అందుకు అధికారులు సహకరిస్తున్నారని ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. అలాగే గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సర్పంచులను నాయకులు అధికారులు వేధిస్తున్నారని ఈ వేధింపులు ఆపాలని కోరారు .ఈ సమావేశంలో దుబ్బిశెట్టి హరినాథ్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి.జెడ్పిటీసీ,ఎంపీపీ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి మొక్కలు నాటి పెంచాలని జెడ్పిటీసీ ఇంటూరి భారతి,ఎంపీపీ పొనుగోటి మౌనిక కోరారు.ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవంలో భాగంగా శుక్రవారం బడేవారిపాలెం మరియు నేకునాంపురం గ్రామపంచాయతీలలో సర్పంచ్ లు దార్ల కోటేశ్వరమ్మ మరియు కొల్లూరి లక్ష్మమ్మ అధ్యక్షతన స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ మరియు వన మహోత్సవ కార్యక్రమం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు పంచాయతీ కార్యదర్శి ఎం. మాదవి, సచివాలయం సిబ్బంది మరియు వలంటీర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటీసీ ఇంటూరి భారతి, ఎంపిపి పొనుగోటి మౌనిక హాజరై మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నలమోతు చంద్రమౌళి,కొల్లూరి గోవిందయ్య,కొల్లూరి లక్ష్మీనరసింహం, కొల్లూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే మహిళాభివృద్ధి

విశాలాంధ్ర - కావలి: తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే మహిళాభివృద్ధి సాధ్యమని తెలుగు మహిళలు పేర్కొన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం కావలి రూరల్ మండలం, తాళ్లపాలెం పంచాయతీలోని లింగంగుంట హరిజనవాడ, రామచంద్ర పురం తాళ్లపాలెం పెద్ద హరిజనవాడ, కొత్త హరిజనవాడ, ఎస్టీ సంఘం, దండి హరిజనవాడలలో మహాశక్తి మహిళలు విస్తృతంగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో గోళ్ల అమర జ్యోతి, కొల్లూరు అశ్విని, రాపూరి రాధమ్మ, కట్టమూరు శ్రీదేవి, తోముల అనురాధ, తాళ్లపాలెం పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మక్కి శ్రీహరి, కోసూరి వెంకటేశ్వర్లు, కమతం ప్రసాద్, కోసూరి సుబ్బారావు, జడ్డ శేఖర్, కాకి వెంకటేశ్వర్లు, జెడ్డా శేషయ్య, కాకి సంపూర్ణమ్మ, పానిగల రవి, పోలయ్య, పోలమ్మ, విజయ్, సుబ్బరామయ్య, నేతగాని యూసుబు, పానిగల సుకన్య, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలి

విశాలాంధ్ర- ఉదయ గిరి: పర్యావరణ పరిరక్ష ణకు సంపూర్ణ ఆరోగ్యం కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర రెడ్డి సచివాలయం జెసిఎస్ కన్వీనర్ కల్లూరి కృష్ణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శకునాలపల్లి గ్రామ సచివాలయం ఆవరణలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతగా తీసుకొని నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. అప్పుడే వర్షాలు సకాలంలో కురుస్తూ సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కరీముల్లా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్, తేజ సచివాలయం సిబ్బంది విఆర్‌ఎ దుగ్గయ్య వాలంటరీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: టైలరింగ్ బ్యూటిషన్ కోర్స్ లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ మహిళలకు ప్రశంస పత్రాలు అందజేశారు శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గం వింజమూరులో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాకర్ల సురేష్ పాల్గొని మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా టైలరింగ్ బ్యూటిషన్ వృత్తి కోర్సులలో శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు కుట్టు శిక్షణలో 30 మంది మహిళలకు బ్యూటిషన్లు 20 మంది మహిళలు కోర్సులు పూర్తి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సీఈవో కాకర్ల వెంకట్ బయ్యపు రెడ్డి రామ్ కోటారెడ్డి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

ఇంద్రా ఏసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- నెల్లూరు బ్యూరో: ఆత్మ కూరు నియోజకవర్గ కేంద్రంగా అన్ని గ్రామాల ప్రజలకు ఉపయోగపడే విధంగా దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి పేరున నిర్మించిన ఎంజీఆర్ మున్సిపల్ బస్ టెర్మినల్ ప్రజలందరికి ఉపయోగపడే విధంగా అన్ని వసతులు సమకూ ర్చినట్లు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆత్మకూరులోని ఎంజీఆర్ మున్సిపల్ బస్ టెర్మినల్ నుండి హైదరాబాద్, బెంగళూరులకు నూతనంగా మంజూరు చేసిన నాలుగు ఇంద్రా ఏసీ సర్వీసులను ఆయన ఆర్టీసీ రీజనల్ మేనేజర్, ఆత్మకూరు ఆర్డీఓ, నియోజకవర్గంలోని ప్రజాప్రతి నిధులు, నాయకులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఇంద్రా ఏసీ బస్సులో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధునాతన సౌకర్యాలు గల బస్సులు ఆత్మకూరుకు కేటాయించడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపె విశ్వరూప్‌కు ఫోన్ చేసి ధన్యవాదాలు తెలిపారు.

గౌరవరంలో మహాశక్తి పర్యటన

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండ లంలోని గౌరవరం పంచాయతీలో మహాశక్తి మహిళలు గురువారం రాత్రి పర్యటించారు. మహాశక్తి వాహనంలో బయలుదేరి ఇంటింటికి కరపత్రాలను పంచుతూ తెలుగుదేశం పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం అందరూ కలిసి మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి, మహాశక్తి వర్ధిల్లాలి అంటూ మహిళలు నినాదాలు చేశారు. చంద్రబాబు ప్రకటించినటువంటి మినీ మేనిఫెస్టోలో మహిళలకు ఉన్న సౌలభ్యాలను అందరికీ అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, గోళ్ల అమర జ్యోతి, కొల్లూరు అశ్విని, రాపూరి రాధమ్మ, కట్టమూరు శ్రీదేవి, తోముల అనురాధ మరియు గౌరవరంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఆలపాక రవి, ఆలపాక దేవిక, సూరే బ్రహ్మానందరెడ్డి, పొట్లూరి వెంకటేశ్వర్లు, రావూరి అశోక్, మారుపూడి పెద్ద సుధాకర్, మెడపల్లి వెంకటరమణయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర, నెల్లూరు కార్పొరేషన్: స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా ప్రయోగాత్మకంగా గత నెలలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్. రీసైకిల్. రీ యూజ్) కేంద్రాల ద్వారా సేకరించిన బట్టలను నిరాశ్రయులైన పేదలకు కమిషనర్ వికాస్ మర్మత్ పంపిణీ చేశారు. స్థానిక పాత మున్సిపల్ ఆఫీసు కార్యాలయము నందు గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. సెంటర్స్ ద్వారా సేకరించిన పాత దుస్తులు మరియు వివిధ వస్తువులను పూర్తి స్థాయిలో స్వచ్ఛముగా శుభ్రపరచి పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో తాత్కాలికంగా ఆశ్రయం పొందుతున్న సుమారు వెయ్యి మంది ఇళ్ళు లేని వారు, యాచకులు, షెల్టర్ లెస్ వాళ్లకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిపిడీ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ ఈ.ఈ సంజయ్, డి.ఈ సురేష్, ఏ.ఈ లు చాణక్య, మాధవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంలో అన్నదానం

విశాలాంధ్ర - బిట్రగుంట : పూర్వ కావలి ఆర్ టిసి డిపోమేనేజర్ హరి, హేమ దంపతుల సహకారంతో బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణ కేంద్రంలో గుంటి సుజాత వర్ధంతి సందర్భంగా గురువారం భోజనం, పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కావలి రెడ్ క్రాస్ సభ్యులు దాకారపు పద్మావతి మాట్లాడుతూ ప్రస్తుతం కడపలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న కె హరి ఆదరణకేంద్రం పై అభిమానంతో వారి అత్త సుజాతమ్మ వర్ధంతి సందర్భంగా ఆదరణ కేంద్రంలో భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. హరికి ఈ సందర్భంగా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదరణ కేంద్రం డైరక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, తదితరులు పోల్గొన్నారు.

లేప్రసీ కాలనీని సందర్శించిన జిల్లా అధికారులు

విశాలాంధ్ర- రాపూరు: మండలం లోని ప్రాథమిక ఆ రోగ్య కేంద్రం వేపినాపి నందు శుక్రవారం జిల్లా నుండి హెచ్ఐ వి లెప్రసీ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ డాక్టర్ అమరేంద్ర నాథ్ రెడ్డి మరియు డిస్ట్రిక్ట్ న్యూక్లియర్ స్టీమ్ ఆఫీ సర్ డాక్టర్ సురేంద్ర సార్, ఆకస్మికంగా తనిఖీ నిమిత్తము రాపూరు మండలం రావడం వచ్చారు. మండలంలోని రావిగుంటపల్లి నందు ఉన్న లెప్రసీ నజరేత్ కాలనీ సందర్శించి అక్కడ ఉన్న లెటర్ సి పేషెంట్స్‌కి ఎంసిఆర్ చెప్పులు ఇవ్వడం జరిగినది. 25 మందికి రాపూరులోని అగర్త కట్టనందు లెప్రసి పేషేన్స్ లేపర్సి క్యాంపస్లో ట్రీట్మెంట్ జరుగుతున్న వారిని సందర్శించి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. అక్కడ నుండి సిహెచ్ రాపూరు నందు ల్యాబ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండలం వైద్య అధి కారులు డాక్టర్ వివి సూర్యధర్మేంద్ర డాక్టర్ ప్రమీల రాజకుమా రి, డాక్టర్ సుదర్శనమ్మ, డిస్ట్రిక్ట్ న్యూక్లి టీం డిపిఎమ్ఓ ఎంపీ హెచ్వోలు ఏఎన్ఎంలు ఆశాలు అందరూ పాల్గొన్నారు.

అన్నదానం చేసిన ఐఎఫ్‌సి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: ఐఎఫ్‌సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఈ రోజు పేదవారికోసం కందుకూరులో ఊరిబయట గుడిసెలలో నివాసం ఉండే 50 మంది పేదవారు అయిన వృద్ధులను,వికలాంగులను గుర్తించి వారికి అన్నదానం చేయడం జరిగింది.ప్రతి ఒక్కరు తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది అని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్,ట్రజరర్ హఫీజ్, ఇంచార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్ మరియు షంషుద్దీన్, పాల్గొన్నారు.

నామమాత్రంగా సామాజిక తనిఖీ

విశాలాంధ్ర -కలువాయి : కలువాయి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో నామమాత్రముగా జరిగిన15 సామాజిక తనిఖీ ప్రజావేదిక ఇక్కడ సోషల్ ఆడిట్ బృందం, ఉపాధి సిబ్బంది తనిఖీకి వచ్చిన అధికారులు తప్ప మిగిలిన వారెవరు రాలేదు. మండలంలో 20 పంచాయతీలకు గాను సంబంధించిన ఆడిట్‌ను మూడు గంటలకే ముగించేశారు. ఈ ప్రజా వేదికకు డ్వామా పిడి వెంకట్రావు ఆడిట్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనిల్ కుమార్ రెడ్డి ఎంపీపీ సంబం ధిత అధికారులు హాజరయ్యారు. 2022- 2023 లో జరిగిన ఉపాధి పను లపై ఆడిట్ నిర్వహించారు. మండలంలో 8 కోట్ల 71 లక్షల రూపాయల ఉపాధి హామీ పనులు జరగగా దానిలో 3691 రూపాయలు సిబ్బంది అవకతవకలు జరపగా దానిని రికవరీ చేశామని డ్వామా పిడి వెంకట్రావు తెలిపారు.

5వ వార్డు ప్రజల దాహార్తిని తీర్చిన మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : పట్టణ 5వ వార్డు జొన్నాయ గుంట ఎస్టీ కాలనీలోని ప్రజల దాహార్తిని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు శుక్రవారం తీర్చారు. వార్డులో ఉన్న తాగునీటి సమస్యను తెలుగుదేశం పార్టీ 5వ వార్డు అధ్యక్షులు చిలకపాటి శ్రీనివాసులు సుబ్బానాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. స్పందించిన సుబ్బానాయుడు వెంటనే వాటర్ ట్యాంకర్లను పంపి ప్రజల దాహార్తిని తీర్చారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు పాలకుర్తి మహేష్, పవన్ కుమార్, మొగిలి ఆకాష్, పాలకీర్తి దుర్గాప్రసాద్, పాలకీర్తి నాగరాజు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

గూగుల్లో అసోసియేట్ ఉద్యోగాలకు ప్రకాశం విద్యార్థులు



విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : విప్రో మల్టీ నేషనల్ కంపెనీ (శుక్రవారం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో (క్యాంపస్ ఇంటర్వ్యూలో) 20 మంది ఫైనలియర్ విద్యార్థులు యంయన్‌సి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్పొరేట్ రంగం లో ఉద్యోగాల నియామకంపై సంక్షోభం నెలకొని ఉన్న తరుణంలో రెండంకెల్లో విద్యార్థులు విప్రో లాంటి ఎంఎన్‌సికి ఎంపిక కావడం యాజమాన్య కృషి, విద్యార్థుల సమర్థతను చాటాయని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె విజయ శ్రీనివాస్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన విద్యార్థులు హైదరాబాద్ గూగుల్ కార్యాలయంలో ఉద్యోగాలు చేస్తారని వారు పేర్కొన్నారు. సంక్షోభ సమయంలో ఉద్యోగాలకు విద్యార్థులను ఎంపిక అయ్యేలా చేసిన కృషిని కాలేజీ అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసింది. ఈ ప్రాంగణ నియామక కార్యక్రమాన్ని కంపెనీ హెచ్.ఆర్ కౌశిక్ ఆధ్వర్యంలో కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ విజయ శ్రీనివాస్‌తోపాటు కాలేజీ ప్లేస్మెంట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.